చురకలు
31వ వసంతంలోకి
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 01 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

### మేడారంలో గవర్నర్‌కు

# ఘనస్వాగతం పలికిన కరీంనగర్ సీపీ



చురకలు క్రైమ్ ప్రతినిధి,మేడారం, జనవరి 31 : మేడారం సమ్మక్క-సారలక్క వనదేవతల దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,ఐపీఎస్ ఘనస్వాగతం పలికారు .ఈ సందర్భంగా గవర్నర్‌కు పూల మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.గవర్నర్ వెంట,మంత్రి సీతక్క,జిల్లా ఉన్నతాధికారులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు ప్రజలతోనే ఉంటా

- ప్రజా ప్రభుత్వంలో నాలుగు హామీలు అమలు చేస్తున్నాం
- త్వరలో మరో రెండు హామీలు నేరవేర్చుతాం
- కేసీఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్



చురకలు ప్రతినిధి, ధర్మపురి, జనవరి 31 : ధర్మపురి ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అదృష్టం కలిగిందని మీరు ఇచ్చిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా సేవ చేయడంతో పాటు ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్యే ఉంటునాని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటిలోని 15వ వార్డులో శనివారం ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ధర్మపురి ప్రజలు అధికారం ఇచ్చిన నాయకులు ఒక్క రోజు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలు మరిచిపోయి విలాసవంతమైన జీవితం గడిపారని మంత్రి అన్నారు. తాను ఎన్నికల్లో గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్యనే ఉన్నానని మంత్రి తెలిపారు. ధర్మపురి ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రి అయ్యే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో ఎన్నికల ప్రచారానికి ధర్మపురి వచ్చిన సందర్భంగా అనేక హామీలు ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఒక్కటి నేరవె ర్చాలేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటిల్లో ఇప్పటికే నాలుగు గ్యారంటిలు అమలు చేస్తుందని రానున్న రోజుల్లో మిగిలిన రెండు హామీలు నేరవేర్చుతామని మంత్రి అన్నారు. రెండు హామీలు నేరవేర్చిన తరువాతనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని లక్ష్మణ్ కుమార్ అన్నారు.

**ధర్మపురిలో రెండేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు..**

ధర్మపురి పట్టణంలో

2లో



## మున్సిపల్ పోరులో..బరిలో మిగిలేదెందరో?

- భారీగానే నామినేషన్లు
- జమ్మికుంటలో 340, హుజురాబాద్లో 304

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు.హుజురాబాద్లో 30 వార్డులకు 304 నామినేషన్లు, జమ్మికుంటలో 30వార్డ్‌లకు 340 నామినేషన్లు వచ్చాయి.అయితే ఒక్కో అభ్యర్థి రెండు,మూడు నామినేషన్లు కూడా వేశారు.మూడోతేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు.ప్రధాన పార్టీల నుండి ఇద్దరు,ముగ్గురు అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. ఆయా పార్టీల నేతలు రంగంలోకి దిగి ఒక్కరిని పోటీలో ఉంచి మిగతావారిని విత్ డ్రా చేయించే అవకాశం ఉంది. కొందరు అభ్యర్థులు విత్‌డ్రా చేసుకుంటే డబ్బులు వస్తాయనే ఉద్దేశంతోనూ నామినేషన్లు వేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం బేరసారాలు సాగు తున్నాయి.మరికొందరు ఇప్పటికే ఇండిపెండెంట్‌గా నామినేషన్ రెబల్ గా పోటీ చేసే అవకాశం లేకపోలేదు. కొందరు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో..తమవార్డులో కాకుండా పక్కవార్డులో బరిలో నిలిచారు.ఒకరిద్దరు అభ్యర్థులు రెండు,మూడు ప్రధాన పార్టీల తరపున "అతి తెలివి" ప్రదర్శించి నామినేషన్ వేశారు. చివరిక్షణంలో ఒక పార్టీ కాకుంటే మరోపార్టీ టికెట్ ఇస్తుందనే వ్యూహంతో వేశారు. జనరల్ స్థానాల్లోనూ అన్ని సామాజిక వర్గాల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అభ్యర్థులను పోటీ నుండి విరమింప జేయడం ప్రధాన పార్టీలకు తలనొప్పిలా మారుతోంది. మూడోతేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థులు వార్డులవారిగా ఎంతమంది బరిలో ఉంటారనేది తెలియనుంది.



### ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం...

# రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

- జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి



చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 31 : ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించి, వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని ఆర్డీవో చౌరస్తాలో,పోలీస్ శాఖ మరియు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ,జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో"ఆరైవ్- అలైవ్ ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణం సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం,డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని

2లో

# పార్టీ నిర్ణయం మేరకు అందరూ నడుచుకోవాలి

- పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నం చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదు
- కొత్త,పాత అనే తేడా లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- జగిత్యాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 31 : పార్టీ నిర్ణయాల మేరకే అందరూ నడుచుకోవాలని పార్టీ లైన్ తప్పితే ఎంతటి సీనియర్ అయినా పార్టీ ఉపేక్షించదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్ అన్నారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మధ్య ఏర్పడ్డ అంతర్గత విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందేనని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కష్ట కాలంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా తాను పోటీ చేశానని, ఆ రోజే తాను బలి పశువును అవుతానని తెలిసి కూడా పోటీలో ఉన్నానన్నారు. పార్టీ కోసం బలి కావడం కూడా తాను అదృష్టంగానే భావించానని, ఆ రోజు పార్టీ పక్షాన నిలబడి కొట్లాటడం వల్లే తనకు ఎమ్మెల్సీపదవి వరించిందన్నారు. పార్టీలో అందరికీ ఒకేసారి అవకాశాలు రాకపోవచ్చని,అంతమాత్రాన నిరుత్సాహానికి గురికా వద్దన్నారు. పార్టీ నిర్ణయం తీసుకోనంతవరకు ఎవరైనా ఏదైనా చెప్పవచ్చని,

2లో

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 31 :** జగిత్యాల పట్టణంలోని 35వ వార్డుకు చెందిన ఎస్సారెస్పీ విశ్రాంత ఉద్యోగి జాకీర్ సతీమణి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబసభ్యులను శనివారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## నాగులపేట గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 31 :** నాగులపేట గ్రామంలో గ్రామఖ్య మహిళా సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సహకారంతో ఉపాధి హామీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కేతిరెడ్డి గంగజల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ, వివో సభ్యులు, ఉప సర్పంచ్ జక్కుల మల్లేశం,వార్డు సభ్యులు పాల్గొన్నారు.అలాగే గ్రామ నాయకులు నారాయణ రెడ్డి,నర్సారెడ్డి, గంగారెడ్డి, లక్ష్మణ్, అశోక్,రాజేష్,నాగరాజు, సాయిరాం,గణేష్, సుధాకర్,జీవన్, శేఖర్,జగన్,నితిన్,ఉదయ్,కిషోర్, సాగర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు సదవకాశం

**-ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి : జి.యం.లు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి)జనవరి 31 :** రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ పరిసర ప్రాంతాల నిరుద్యోగులకు ఆర్జి త్రీ సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ జి 3 జిఎం ఏపీ జిఎం లు కోరారు.పదవ తరగతి పాసై, హేవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవం ఉన్న సెంటినరీ కాలనీ, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు.సింగరేణి రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సెంటినరీ కాలనీ, ప్రభావిత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరించి, వారికి వైద్య పరీక్షలు చేసి, శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక జి.వి.టి. సి. కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులు అందజేయాలని అన్నారు. కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పార్టీ నిర్ణయం మేరకు అందరూ నడుచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**ఒకసారి పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత పార్టీ లైన్ మేరకే నడుచుకోవాలని, పార్టీకి వ్యతిరేకంగా పోతామంటే కుదరద న్నారు. ఒక్కోసారి పార్టీ నిర్ణయం నచ్చకపోతే ఆ విషయంలో నాలుగు గోడల మధ్య మాట్లాడాలి తప్పా, బయటకొచ్చి ఏది పడితే అది మాట్లాడ వద్దన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల పైచిలుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని,వారి భవిష్యత్తు గురించి పార్టీ ఆలోచిస్తుందన్నారు.రాష్ట్రంలోని నాలుగు కోట్ల జనం మన వైపు చూస్తున్నారని, ఈ నేపథ్యంలో ఒకరిద్దరు వ్యక్తులు పార్టీకి తామే పెద్ద అని చెప్పుకుంటూ పార్టీకి నష్టం కలిగిస్తామంటే పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.పార్టీలోకి వచ్చిన కొత్తవారిని,పాతవారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగి పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించేలా తమ దగ్గరి వాడని ఇండిపెండెంట్‌గా లేక మరే విధంగానైనా ప్రోత్సహిస్తే ఎట్టి పరిస్థితు ల్లో వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారి వెనుక ఎంత పెద్ద వాళ్లు ఉన్న చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక సారి పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత వ్యక్తి నచ్చనట్లయితే ఆ వ్యక్తి పేరు చెప్పకున్నా పర్వాలేదు కానీ కాంగ్రెస్ గుర్తు చెప్పి ఓటు వెయించాలని కోరారు. జగిత్యాల లో ఏర్పడ్డ అంతర్గత విభేదాలను పరిష్క రించేందుకు ఇటు సంజయ్ కుమార్ తో అటు జీవన్ రెడ్డితో మాట్లాడాలని పార్టీ తనపై బాధ్యత పెట్టిందని వివరిం చారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే మన అందరి అభిమత మని,ఆ దిశగా అందరు కృషి చేయాలన్నారు.ఇద్దరు వ్యక్తుల మధ్య కొట్లాటను రెండు ప్రాంతాల మధ్య కొట్లాటగా విభజించి పాలించే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం పడుతుందన్నారు.మీడియా చూపే ఒకటి రెండు విషయాలు చూడటానికి బాగుంటుంది కానీ, దానివల్ల ఆ తర్వాత ఎంతో నష్టం ఉంటుందన్నారు.అలాంటప్పుడు ఆ వ్యక్తికి ఆ నష్టాన్ని భర్తీ చేసే పరిస్థితి కూడా ఉండకపోవచ్చన్నారు.ఇద్దరి మధ్య అంతరం ఉన్నప్పుడు ఒకరి మాటలు ఒకరికి చెప్పకుండా వారిద్దరిని కలిపే ప్రయత్నం కార్యకర్తలే చేయాలన్నారు. పార్టీకి నష్టం జరిగితే నష్టపోయేది కార్యకర్తలేనని,మన కళ్ళను మనమే పొడుచుకోవద్దని,కత్తితో మన గొంతును మనమే కోసుకునే ప్రయత్నం చేయవద్దన్నారు.పట్టణంలోని అన్ని వార్డులను మనమే గెలుచుకొని మునిసిపల్ చైర్మన్ పీఠంపై మన వ్యక్తిని కూర్చోబెట్టుకుందామని పిలుపునిచ్చారు. జగిత్యాల అంటే కాంగ్రెస్ అడ్డా అని మరోసారి నిరూపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని కార్యకర్తలకు సూచించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు మొదటి నుంచి కాంగ్రెస్ తో అనుబంధం ఉందన్నారు.రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో ఇబ్బందులు ఎదురవు తాయని వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి తప్పా పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడవద్దన్నారు. ఏది ఏమైనా పార్టీయే సుప్రీమ్ అని, ఎంత సీనియర్ అయినా,జూనియర్ అయినా పార్టీ నిర్ణయం మేరకే నడుచుకోవాలన్నారు.పార్టీ తీర్పే అంతిమ తీర్పు అని,ఆ తీర్పును అందరూ శిరసావహించాల్సిందేనన్నారు. పార్టీకి నష్టం చేయాలని ఎవరైనా చూస్తే నాలాంటి కార్యకర్తలు ఊరుకోరన్నారు. ఎక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంటే అక్కడ వారిని నిలబెట్టాలని,అవకాశం రానివారికి నామినేటెడ్‌లో అవకాశం కల్పించాలన్నారు.కార్యకర్తలంతా ఒక్కటిగా ఉండాలని,లేకుంటే రేపు నష్టపోయేది మనమేనని వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్, మాజీ లైబ్రరీ చైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్, మాజీ ఏఎంసి చైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్య, చెట్పల్లి సుధాకర్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు ప్రజలతోనే ఉంటా

**మొదటి పేజీ తరువాయి...**గడిచిన రెండు ఏళ్లగా అనే అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా 695 మంది కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 154 మంది ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయడంతో పాటు ఇప్పటి వరకు రూ. 7 కోట్ల 70 లక్షలు చెల్లించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 327 మందికి రూ. 93 కోట్ల 75వేలు అందజేశామని మంత్రి తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వార 206 పేదలకు రూ. 12 కోట్ల6లక్షల 23వేలు అందజేశామని అలాగే గృహ జ్యోతి పథకం ద్వార 2,783 మంది లబ్దిదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తున్నమని తెలిపారు. పట్టణంలో 542మంది రైతులకు రూ. 4 కోట్ల 2లక్షల 58 వేల రుణ మాఫీ చేశామని అన్నారు. 15కుల సంఘాలకు కోటి 85లక్షలతో కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.అలాగే టీఎస్ఐడీసీ మరియు రూరల్ డెవలఫ్మెంట్, స్పెషల్ డెవలఫ్మెంట్ ఫండ్ మరియు సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు మద్దతు..**

15వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన వద్లూరి సునిల్ తన నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో ప్రకటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన మంత్రి సునీల్ను మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. మసీద్ రాజేష్ తో పాటు మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,సర్పంచ్ లు చిలుముల లక్ష్మణ్, రందేని మోగిలి, పందిరి అశోక్,15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఓజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం...రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**మొదటి పేజీ తరువాయి...** పేర్కొన్నారు.వాహనాలను తక్కువ వేగంతో నడపడం,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నా రని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,ఎట్టి పరిస్థితుల్లో నూ మద్యం సేవించి వాహనాలు నడప కూడదని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఓ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డిటివో శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, ఎంవిఐ వెంకన్న, ఏఎంవిఐ అభిలాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎంపీడీఓ ఆత్మీయ వీడ్కోలు



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 31 :** వీణవంక మండల ఎంపీడీవో మేరుగు శ్రీధర్ ఆత్మీయ వీడుకోలు సమావేశం శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జుగం చేసిన ప్రతిచోట ఒక తనకంటూ ఒక గుర్తింపు పొందినారు.ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎన్నో ఒడిదొడుకులు వస్తాయని, అన్నిటిని తట్టుకొని ఉద్యోగంలో గుర్తింపు పొందాలని శ్రీధర్ ఉన్నారని అన్నారు. ఉద్యోగంలో పదవి విరమణ అనేది ఒక భాగస్వామ్యం అని అన్నారు. ఈ పదవి విరమణ తర్వాత జీవితం దేవుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం ఎంపీడీవో దంపతులను అధికారులు ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ జగదీశ్వర్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్,అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# గంగనాల ప్రాజెక్టుకు మరమ్మతు చేయిస్తాం

**-సదర్మాట్ ఎస్ఈ రాజేంద్రప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (31) :** గంగనాల ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తామని సదర్ మాట్ ప్రాజెక్టు ఎస్ఈ రాజేం ద్రప్రసాద్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులో ని గోదవరి నదిపైన ఉన్న గంగనాల ప్రాజెక్టును సదర్మాట్ ఎస్ఈ రాజేంద్రప్రసాద్ ,పోచంపాడ్ ఎస్ఈ జగదీశ్ లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించారు.సదర్మాట్ ప్రాజెక్టు నుంచి గంగనాల ప్రాజెక్టుకు నీళ్ళు ఏ విధంగా వస్తున్నాయి, ఎక్కడ బండరాళ్ళు అడ్డుగా ఉన్నాయి, ప్రాజెక్టు లీకేజీలను పరిశీలించారు. అడ్డు గా ఉన్న పరుపు బండలను తొలగిస్తామన్నారు.లీకేజీలను పూడ్చి వేయించి గంగనాల ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీళ్లు వచ్చే విధంగా చేసి చివరి ఆయాకట్టు వరకు నీళ్ళను అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఈఈ సురేశ్, డీఈ మురళీ కృష్ణ, సురేందర్,ఏఈలు సజీత్,కవిత, ఉదయ్, నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 31 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన క్రీడాకారిణిలు వనం అఖిల,బాస శ్రీజ ఇంటర్ విద్యార్థినులు ఫిబ్రవరి 01 నుండి05 వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఘమన్విన్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ జైనపురం సాయికుమార్ తెలిపారు. గత డిసెంబర్ నెల 12నుండి 14 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగినరాష్ట్ర స్థాయి 69వ ఎస్,జి,ఎఫ్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచ డంతో వీరిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల హ్యాండ్ బాల్ అసోసియేషన్ అఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జిట్టవేణి శ్రీనివాస్ , ట్రెజరర్ కలిగేటి శ్రీనివాస్ , జెట్టిపల్లి అశోక్ లు ,గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం , ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ , మాజీ సైనికులు ముదుగంటి వెంకటరమణారెడ్డి , గుల్లకోట వాస్తవ్యులు తహసీల్దార్ పొన్నగంటి,ఎం డి ఆఫీస్ , ఏఎస్ఐ సి ఐ ఎస్ ఎఫ్ బాస మహేష్ ,కళాశాల పిఇటి కొమురయ్య, సీనియర్ క్రీడాకారులు వంశీ, అక్షయ్, జీవన్ సన, గాయత్రి, గ్రామస్థులు అభినందించారు.

# శుక్రవారం బిఆర్ఎస్ కండువా శనివారం కాంగ్రెస్ కండువా

**-అయిండ్ల గణేష్ రాజకీయ మార్పుతో కోరుట్లలో హాట్ టాపిక్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 31 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయాలు రోజు రోజుకీ ఉత్కంఠభరితంగా మారుతు న్నాయి.ఈ క్రమంలో పట్టణానికి చెందిన 8వవార్డు నాయకుడు అయిండ్ల గణేష్ చేసిన పార్టీ మార్పులు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. శుక్రవారం రోజు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో అయిండ్ల గణేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.అయితే అనూహ్యంగా మరుసటి రోజైన శని వారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పు కోవడం పట్టణ రాజకీయాల్లో సంచల నంగా మారింది.ఈ పరిణామంతో కోరుట్ల పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఒకే నాయకుడు రెండు రోజుల వ్యవధిలో రెండు పార్టీల కండువాలు కప్పుకోవడం ప్రజల్లో గందరగోళం,ఆశ్చర్యానికి కారణమవు తోందని స్థానికులు గుసగుసలాడు తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో బలమైన నాయకులు లేకపోవడం వల్లే కాంగ్రెస్‌లోని నాయకులను బలవంతంగా కండువాలు కప్పడం ఎమ్మెల్యేకు అలవాటుగా మారింది అని ఆరోపించారు.అలాగే కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నాయకుల ను చేర్పించడంలో ఒక పత్రికా విలేకరి పాత్ర ఉందని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల పై స్పందిస్తూ ఆ విలేకరి ఎవరో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# వెల్లుల్లలో పౌర హక్కుల దినోత్సవం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జనవరి31 :** పౌర హక్కుల దినోత్సవాన్ని మండలంలోని వెల్లుల్ల గ్రామంలో శనివారం ప్రభుత్వాధి కారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో మెట్ పల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.ఉమేష్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని శ్రీలత మాట్లాడుతూ కుల, మత, వర్గ వివక్షత లేకుండా అందరినీ సమానంగా గౌరవించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని ఆమె తెలిపారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ అనిరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అంతరాలు లేని సమానత్వమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓలు నాగరాణి, రాజేశం, ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు నల్ల భూమేష్, వేముల హరీష్, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం..కేసు నమోదు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బా గ్రామానికిచెందిన గొర్రె రిషిత్ కుమార్ (27) యువకుడు ఈనెల 26 నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.గ్రామంలో,చుట్టుపక్కల,బంధువుల ఇళ్లలో ఎక్కడ వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో యువకుడి తల్లితండ్రులు శు క్రవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని పోలీస్ స్టైషన్‌లో ఫిర్యాదు చేశారు.యువకుడి తల్లి పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ ఆంజనేయులు సదరు యువకుడు ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 9000357204 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## మల్లికార్జున స్వామి బ్రహోత్సవాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో శనివారం శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పారభమైయ్యాయి.ఈసందర్భంగా అర్చకులు రోట్టె కిషన్‌శర్మ అధ్వర్యంలో అలాయలలో స్వస్తి పుణ్యవచనం,నిత్య అరాదన,యజ్ఞం కార్యక్రమాలు ఎర్పాట్లు చేశారు.స్వామివారు చుట్టు ప్రకల వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి గ్రామలలో పల్లకిలో ఉరేగింపు గ్రామస్తులు నిర్వహించారు.ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యణం,రథయాత్ర జరగనుంది.ఈకార్యక్రమంలో అయాగ్రామల ప్రజాప్రతినిధులు,భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బల గూడెంలో పౌర హక్కుల దినోత్సవం




**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 31 :** ధర్మపురి మండలంలోని దుబ్బల గూడెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి పౌరహక్కులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దత్తూరి రమ నర్సయ్య,నెరేళ్ల వైద్యాధి కారి శివకుమారి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు,జిపిఓ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి నునవాత్ రాజు,హెల్త్ సూపర్ వైజర్ లు సులోచన,హేమలత, వెంకటేశం,హెల్త్ అసిస్టెంట్‌లు బూమ్ లాల్,మహేందర్,ఏఎన్ఎంలు అరుణ కుమారి,జయమ్మ,ఆశ వర్కర్ సుమ,ఎస్సి హాస్టల్ వర్డెన్ రాజ శేఖర్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 31 :** తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాను సారం శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన రూ.77వేల విలువ గల సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ, యూత్ కాంగ్రెస్ జిల్లా జెనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు,బిసి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, గుమ్ముల అజయ్‌లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ రిపేర్ చేయించలేని దుస్థితిలో గ్రామ పంచాయతీ

**-లక్షలు విలువ చేసే ట్రాక్టర్ తుప్పుపట్టే వైనం**

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 31 :** నూతన పంచాయతీ పాలక వర్గాలు కొలువై నెలరోజులు గడిచినా కొన్ని ప్రాంతాలకు ప్రభుత్వ 15 ఫైనాన్స్ నిధులు రాక పోవడంతో గ్రామాల్లో కనీస మౌళిక వసతులకల్పన కొరవడి సమస్యలు పేరుకుపోయాయి. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ లో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే ట్రాక్టర్ రిపేర్ కు రావడంతో నిధుల లేమితో గత 4 నెలలు గా చెత్తతోనే ట్రాక్టర్‌ను ఆరుబయట వదిలేయడంతో వానకు తడిసి,



ఎండకు ఎండి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి చెత్తకుప్ప లో పడేసిన చందంగా ట్రాక్టర్ తుప్పుపట్టే పరిస్థితికి చేరింది. కనీసం రిపేర్ చేయించే పరిస్థితి లేకుంటే ట్రాక్టర్‌ను జాగ్రత్తగా భద్రపరచకుండా తమకేమి పట్టనట్లు సంబంధిత అధికారులు వ్యవహరించడంశోచనీయం.ప్రస్తుతం నూతన పంచాయతీ పాలక వర్గం ఏర్పడినెలరోజులు గడిచినా వెల్గటూర్ మండలానికి 15 ఫైనాన్స్ నిధులు రాక పోవడంతో మౌళిక వసతుల కల్పన సమస్యల పరిష్కారం జరగడం లేదు.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన జి.పి ట్రాక్టర్ రిపేర్‌కు వస్తే బాగు చేయించే పరిస్థితి లేకపోగా,దానిని ఆరుబయట పడేసి తుప్పుపట్టే స్థితికి తీసుకు రావడం విచారకరం.ట్రాక్టర్ రిపేర్ కు వచ్చి చెత్త తరలించే పరిస్థితి లేకపోవడం తో గ్రామంలో వీదుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఇట్టి ట్రాక్టర్‌ను చెత్తలో నుంచి తొలగించి తుప్పు పట్టకుండా భద్రపరిచే ఏర్పాట్లు చేయాలని,రిపేర్‌కు తగు చర్యలు తీసుకోవాలని,వెంటనే ప్రభుత్వం 15ఫైనాన్స్ నిధులు వెల్గటూర్ మండలానికి విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నాగారా శ్రీవెంకటేశ్వర స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయండి

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 31 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామంలో ప్రతియేట జరిగే నాగారాశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆలయ కమిటీకి సూచించారు.శనివారం స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరికి ఆలయ కమిటీ సభ్యులు అందజేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.ఆలయ ప్రాశస్థం ,జాతర ఉత్సవాల కార్యక్రమవివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అడ్లూరి కమిటీ సభ్యులను కోరారు



.ఫిబ్రవరి 01 నుండి 03వ వరకు మూడు రోజుల పాటు నాగారా శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జనవరి 31 :** కోరుట్ల మండలంలోని నాగుల పేట గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కేతిరెడ్డి గంగజలభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యక్తి గౌరవంగా జీవించేందుకు అవసరమైన హక్కులను భారత రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. కులం,మతం,లింగం,భాష,వర్గభేదాలు



లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యమని అన్నారు.ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడమే కాకుండా వాటిని బాధ్యతతో వినియోగించు కోవాలని ఇతరుల హక్కులను గౌరవిం చడం కూడా ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల మల్లేశం, ఆర్ఐ శ్రీనివాస్, జీపీఓ రత్నాకర్‌తో పాటు నాయకులు చిట్టిరెడ్డి నారాయణ రెడ్డి, సింగిరెడ్డి నర్సారెడ్డి, బోదుకం సుధాకర్, కొండ నాగరాజు, పడాల ప్రసాద్, సాయిరాం, లక్ష్మణ్, రాజేష్, అశోక్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్లకు జాతర గాలం

**-మందు, విందు..తో ఓటర్లకు పసందు**

**-హుజురాబాద్‌లో సమ్మక్క జాతర స్పెషల్.. విందులు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మున్సిపల్ ఎన్నికల పండగ వచ్చేసింది.. దీనికి తోడు గత మూడు రోజుల నుండి సమ్మక్క సారలమ్మ జాతర సీజన్..ఇదే అదనుగా.. కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లకు గాలం వేసే పనిలో




పడ్డారు.హుజురాబాద్‌లోని కొన్ని వారు డ్లల్లో ఇంటికో కోడి,మందు బాటిల్, జాతర ప్రసాదం బెల్లంపంపిణీ చేసినట్లు తెలుస్తోంది."సందర్భానుసారం".. వ్యవ హరించి అభ్యర్థులు ఓటర్లకు మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.జాతర స్పెషల్ గిఫ్ట్ ప్యాక్‌తో..ఓటర్లకు అదనపు ఖర్చు తప్పుతోందని పలువురు చమత్కరిస్తు న్నారు.ఎన్నికల్లో "అర్థబలం" ఉన్న అభ్యర్థులే ఎక్కువ సంఖ్యలో ఉండడం తో..ఇక ఓటర్ల పంట పండనుంది. ఓటర్లు అంతా అభ్యర్థుల "మర్యాద"లకు సిద్ధంగా ఉండాలని..పలువురు అంటు న్నారు.ఓటర్లకు డిమాండ్ వచ్చిందని,ఈ సందర్భాన్ని తగినట్లుగా వినియోగించు కోవాలని.. తర్వాత ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు పట్టించుకోరని పలువురు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. నామినే షన్ల పర్వం ముగియడంతో.. విందు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. పనిలో పనిగా ఆబ్కారీ ఆదాయం కూడా పెరగనుంది.

# పిఆర్టియూ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 31 :** ఎఐజాక్టో పిలుపు మేరకు పిఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం 2009లోని సెక్షన్ 23ను సవరించి2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు.ఈ సందర్భంగా ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు ఎవిఎన్ రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాసిత్, రాష్ట్ర కార్యదర్శి అనూజ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, బాధ్యులు హరీష్, ఆత్మ చరణ్ రావు, అనిల్ రావు, శ్రీనివాస్, రాజశేఖర్, గంగా రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి,కుమారుల వైద్యానికి 1.25 లక్షల విరాళాలు



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 31 :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తల్లి, రోడ్డు ప్రమాదానికి గురైన కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా,బాధిత కుటుంబానికి వైద్యం కోసం సామాజిక మిత్రులు రూ.125 లక్షలు విరాళాలు అందించారు.ధర్మపురి పట్టణానికి చెందిన రేగుల రాజేందర్ (26)అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తండ్రి గతంలోని మరణించగా, తల్లి పద్మ ఐదేళ్ల నుండి బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతుంది.వైద్యం కోసం అప్పులు చేసిన ఇంకా కోలుకోలేదు. వీరి దీనస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఈనెల3న ఫేస్ బుక్‌లో పోస్ట్ చేసి సాయం కోరాడు.ఎన్నారైలు,ఇతర దాతలు స్పందించి పద్మ బ్యాంక్ ఖాతాకు రూ.1.25 లక్షలు పంపించారు.వాటిని యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాధవ రావు చేతుల మీదుగా పంపిణీ చేసారు.రేణిగుంట రమేష్‌ను పలువురు అభినందించారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 31 :** జగిత్యాల పట్టణంలోని ఇటీవలే మృతి చెందిన మృతుల కుటుంబాలను శనివారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ పరామర్శించారు.ఈ సందర్భంగా 46వ వార్డుకు చెందిన ఎండి.రవూఫ్ ఇటీవలే, హోంగార్డు హకీమ్ మాతృమూర్తి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం పట్టణానికి చెందిన పాత్రికేయుడు షఫీ అనారోగ్యంతో బాధపడుతుండగా అతనిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట నాయకులు అయిల్నేని సాగర్రావు, అసర్ మహమ్మద్ ఖాన్,రియాజ్ ఖాన్,రిజ్వాన్,ఆరీఫ్, షజీల్, జమీల్, రషాద్ తదితరులున్నారు.

# అసమానతల సమాజంలో గద్దర్‌ది అసామాన్య పోరాటం





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :** అసమానతల సమాజంలో గద్దర్ తన జననం నుంచి మరణం వరకు అసామాన్య పోరాటం సాగించారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రామచంద్రం అన్నారు.ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్లో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ 1949లో నిరుపేద కుటుంబంలో జన్మించిన గద్దర్ పాలకులు, భూస్వాముల అణచివేత, దోపిడీని ధిక్కరించారని నూనూగు మీసాల వయసు నుంచే బీఆర్ అంబేద్కర్,అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలను అర్థమయ్యేరీతిలో ఒగ్గు కథలు, బుర్ర కథల రూపంలో వినిపించి మట్టి మనుషుల్లో చైతన్యం రగిలించారు. గోసి, గొంగళి, కాళ్లకు గజ్జెలు, చేతి కర్ర, ఎర్రజెండా కలగలిపిన ఆహార్యంతో గద్దర్ ఒక ట్రెండ్‌ను సృష్టించారన్నారు.' అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' పాటలో ఒకవైపు ఆవేదన చెందుతూనే, మరోవైపు 'ఎట్టోళ్ల మట్టి చిప్పవు.. గాయిదోళ్ల గంద్ర గొడ్డలివి' అంటూ తిరుగుబాటును నేర్పడం గద్దర్‌కే చెల్లిందన్నారు, ప్రభుత్వమిచ్చే 'నంది అవార్డు'ను తిరస్కరించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించు కున్నారన్నారున జీవితమంతా ప్రజా పోరాటాల్లో గడిపిన గద్దర్‌ను రాజ్యం 75 ఏండ్ల వయస్సు వరకు 32 పోలీసు కేసులతో వెంటాడింది.తుపాకీ గుండ్లను ఎదుర్కొన్న గద్దర్ 'నన్నూ గన్న తల్లూలారా,తెలుగూ తల్లి పల్లెల్లారా..మీ పాటనై వస్తున్నా నమ్మో మా అమ్మాల్లారా' అంటూ ప్రజల వెంట నడిచారు. నక్సల్, మావోయిస్టు ఉద్యమ పంథాలో నడిచిన గద్దర్ 70 ఏండ్లు నిండాక తొలిసారి ఓటు హక్కు వినియోగించు కున్నారన్నారు,భారత రాజ్యాంగమే మనకు రక్ష.. ఓట్ల విప్లవానికి సిద్ధం కావాలంటూ తన జీవిత చరమాంకంలో పిలుపునివ్వడం అంటే బహుజనులను రాజ్యాధికారం వైపు పయనించమన్నట్టే. అదే ఆయన చివరి సందేశంగా భావించాలన్నారు. తన జీవిత కాలమంతా పోరుబాటలో నడిచిన గద్దర్ 2023,ఆగస్టు 6న తుదిశ్వాసను విడిచారన్నారు.ప్రతిభావంతులకు గద్దర్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించడం జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వము నిర్ణయించడం పట్ల సి ఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జంగ బుచ్చిరెడ్డి,బాబు, నెమలికొండ సత్తయ్య,రవి,నరేష్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొని గద్దర్‌కు నివాళులర్పించారు.

# సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు.గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో పోలీసుశాఖ రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.అలాగే శనివారం పెంచికల్ పేట్ గ్రామంలో గల సమ్మక్కసారలమ్మ దేవతలను కమాన్‌పూర్ తహశీల్దార్ ముస్త్యాల వాసంతి రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాచకట్ల స్రవంతి, జీపీఓ భూక్య జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ సముద్రాల కిరణ్ కుమార్‌తో పాటు తదితర రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, కర్రు శ్రీనివాస్,పొలావేనరాజు,ఎద్దు రాజేశం, చిమ్మనవేన మల్లేష్, ఆకనపల్లి సుధాకర్ గౌడ్,ఎంబడి శ్రీకాంత్,సుంకరి రజిత, గొడిశెల శ్రీధర్ మరియు కోయపూజారులు తహశీల్దార్ ని సత్కరించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## -జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో సుమారు 2000 మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో మెగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవం జనవరి ఒకటవ తారీఖు నుండి 31 తారీకు వరకు జరిపిన కార్యక్రమాలలో చివరి రోజున పట్టణంలోని వివిధ పాఠశాల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులతో బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు రోడ్డు భద్రతకు సంబంధించి ప్ల కార్డులు పట్టుకొని రోడ్డు భద్రత గురించి నినాదిస్తూ హెల్మెట్ సీట్ బెల్ట్‌ధరించడం వలన కలుగు ప్రాముఖ్యతలు వివరిస్తూ భారీ ర్యాలీ తీయడం జరిగింది.జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని మొబైల్ మాట్లాడుతూ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో నడపరాదని కారు ఇతర వాహనాలు నడిపించే వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని ఓవర్ స్పీడ్ గా వెళ్లవద్దని తెలిపారు అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు పిల్లలేదని రేపు రాబోయే తరంలో మీరంతా రోడ్డు ప్రమాదాలు జరగని రోడ్డు ఉండాలని తెలియజేస్తూ భావితరాలకు మీరే ఆదర్శం అని తెలిపారు.గత కొంతకాలంగా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే చనిపోవడం జరుగుతుందని తెలిపారు. డి.ఎస్.పి మాట్లాడుతూ ర్యాలీకి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు మాది భవిష్యత్తు మాది అనే నినాదం ఇచ్చినట్లు అనిపించిందన్నారు. ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా అందరికీ తెలియజేసే బాధ్యత మీపై ఉంటుందని తెలిపారు.ర్యాలీ అనంతరం విద్యార్థులతో రోడ్డుపైన ఉన్న వాహనదారులతో రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తామని రవాణా శాఖ మోటార్ వాహనముల తనిఖీ అధికారి ప్రతిజ్ఞ చేపించడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్ సహాయక మోటారు వాహనంల తనిఖీ అధికారి రజని, పృథ్వీరాజ్ వర్మ, సిబ్బంది రమ్య, సౌమ్య, ప్రశాంత్,ఎల్లేష్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పి చంద్రయ్య,డిఎస్పి నాగేంద్ర చారి,సీఐ కృష్ణ, పట్టణ ఎస్ఐలు పాల్గొన్నారు.



# ఉత్తమ ఎంఇవో అవార్డు గ్రహీతకు క్లాస్మెంట్‌ల సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :** ఎల్లారెడ్డి పేట మండల విద్యాదికారిగా భాద్యతలు నిర్వర్తిస్తూ ఉత్తమ ఎంఇవో అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న క్లాస్‌మెంట్ గాలిపెల్లి కృష్ణహారిని శనివారం తమ క్లాస్ మెంట్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.1982-83 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ తోటి క్లాస్మెంటు కృష్ణహారి ఉత్తమ ఎంఈఓగా అవార్డును అందుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఉద్యోగ రీత్యా సమర్థవంతంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాలని వారు కోరారు.ఈ సన్మానం కార్యక్రమంలో క్లాస్‌మెంట్లు ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్,బందారపు బాల్రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి,రావుల లింగారెడ్డి,శ్రీగాద అశోక్,బచ్చు ఆంజనేయులు,గుప్తా, రాపల్లి దేవంతం,ముదులాకర్ అమర్‌నాథ్,చల్ల నరసింహారెడ్డిలు పాల్గొని కృష్ణహారిని ఘనంగా సన్మానించి అభినందించారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తా అని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంల శనివారం బ్యాంకు ఏరియా,మేడ తిరుపతి ఇంటి ముందుతోపాటు ముస్లిం మైనార్టీ వాడలో పలువురు వేరువేరుగా రోడ్లపై పడ్డ గుంతలను పూడ్చి చేశారు.అలాగే గ్రామంలో ఏదైనా ఇబ్బంది ఉన్నచో తమ వంతుగా తీర్చు తామని సర్పంచ్,రంగు సత్యనారాయణ గౌడ్ రఫిక్ సోహెల్,పచ్చునూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు.అలాగే ముస్లిం మైనార్టీవాడలో లల్లు,నగునూరి నరసయ్య, ముజాహిద్‌తోపాటు ఇక్బాల్ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ఛత్రపతి విగ్రహా నిర్మాణానికి 51000 విరాళం అందజేసిన నంది కిషన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి మండల మున్నూరు కాపు సంఘం మండల మాజీ అద్యక్షులు నంది కిషన్ 51,000 రూపాయల నగదును విరాళంగా అందించారు.అదే విదంగా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి 15 వేల 116 రూపాయలు విరాళంగా యూత్ సభ్యులకు అందజేశారు.అదే విదంగా బిజెపి జిల్లా నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి 20వేల రూపాయలు విరాళంగా యూత్ సభ్యులకు అందజేయగా యూత్ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అందరి మన్ననలు పొందేవారే ఉపాధ్యాయులు

**-ఎం.ఈ.ఓలు ఎనగందుల కొమురయ్య,జింక మల్లేశం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** అందరి మన్ననలు పొందే వారే ఉపాధ్యాయులని రామగిరి మండల ఎం.ఈ.ఓ ఎనగందుల కొమురయ్య, రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం అన్నారు. రామగిరి మండలం చందనాపూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ అస్సిటెంట్ ఓడ్నాల ప్రశాంత రాణి-కొండు రవీందర్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించేవారు తక్కువగా ఉంటారని ఆయన అభిప్రాయ పడ్డారు.ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది సహజమని తదనంతరముఆరోగ్యం కాపాడుకుంటూ "ప్రశాంత"జీవనం గడపాలని ప్రశాంతరాణిని వారు కోరారు.స్థానిక ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు,బంధువులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.లక్ష్మి,సర్పంచ్ కొండా మంజుల-శ్రీనివాస్,పల్లె ప్రతిమ పీవీరావు(రత్నాపూర్), ఎర్రవెల్లి కృష్ణ వేణి-నరేష్ రావు(దుబ్బాపల్లి),కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరల.ఉమ మహేశ్వరరావుతో పాటు ఉపాధ్యాయులుమల్లేశం,రాచర్ల శ్రీనివాస్ ,నరేష్,వెంకటేశ్వర్ రావు, బుర్రి శ్యామ్, హిందీ.సారయ్య,అంజనీ కుమార్, రవీందర్ రెడ్డి,నరేందర్,నాగరాజు, స్వరూప,నిర్మల మేరీ,అన్నపూర్ణ, పూర్ణచందర్,డాక్టర్ కొండు మౌనిక, కొండు అభినవ్,కెక్కర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయం వీడాలి ఒత్తిడికి గురి కావద్దు

**-ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :**

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు (సైకియాట్రిస్ట్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి ఆందోళనకు గురి కావద్దనీ,భయం వీడాలని ప్రతి రోజూ శారీరకంగా వ్యాయామం చేయడం, ధ్యానం చేయడంతోపాటు శుభ్రత పాటించడంతోపాటు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అన్నారు.మానసిక సమస్యల కారణాలు,లక్షణాలు మరియు నివారణ మార్గాలపై విస్తృతంగా వివరించారు.అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ హెల్ప్‌లైన్ వన్ డబల్ ఫోర్ వన్ సిక్స్ (14416)నంబర్‌కు కాల్‌చేసి ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ గజ్జెల గంగాధర్, కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, గౌతమి బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎం.డి. తాజోద్దీన్, షాహినా సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమ్మక్క సారమ్మ జాతర ప్రశాంతం

**-డీసీపీ బి రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** పెద్దపల్లి జిల్లాలో శ్రీ సమ్మక్క సారమ్మ జాతరలో ప్రశాంతంగా జరిగాయని పెద్దపల్లి జిల్లా డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్లాలో గల వన దేవతలు సమ్మక్క సారలమ్మలను పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి, ఎసిపి గజ్జి కృష్ణలు దర్శించుకున్నారు. శనివారం జాతర సమీపానికి వచ్చిన వారికి జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్,దేవాలయ ఈవో సాయి శంకర్,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. డిసిపి, ఏసీపిలకు తులాభారం నిర్వహించి ఎత్తు బంగారాన్ని అమ్మవార్లకు సమర్పించారు .అత్యంత మహిమాన్వితమైన సమ్మక్క సారలమ్మల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సుభిక్షంగా విరాజిల్లాలని కొనియాడారు.రెండవ మేడారం గా పిలవబడే నీరుకుల్లా జాతర మూడు రోజులు అత్యంత శోభియమానంగా కొనసాగింది పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులతో జాతర కిక్కిరిసిపోయింది. వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతి నిధులు అధికారులు పలు పార్టీల శ్రేణులు అమ్మవార్లను దర్శించు కున్నారు.ప్రశాంతంగా ఎలాంటి భావాంచనియ సంఘటనలు లేకుండా జాతర కొనసాగడంతో అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.శనివారం భక్తులు వేలుతూ అమ్మవార్లను మల్లోచ్చే రెండేళ్లకు తిరిగి వస్తాం చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 31 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి



లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జనం నుండి వనంలోకి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** జనం నుండి వనంలోకి శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు తరలి వెళ్లారు.శనివారం రోజున రామగుండం సింగరేణి సంస్థ ఓ సి పి వన్ ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ పాటిన్,ఐ ఎన్ టి యు సి నాయకులు ఉయ్యాల కుమారస్వామి దంపతులు,అలాగే సబ్బితం సర్పంచ్ నూనె సరోజన రమేష్‌లో దర్శనానికి వచ్చారు.దీంతో గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు వారిని ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.బుధవారం నుండి కొనసాగుతున్న సమ్మక్క జాతర బుధవారం శ్రీ సారలమ్మ గురువారం శ్రీ సమ్మక్క గద్దెలకు వచ్చాయి.శుక్రవారం జాతర కొనసాగింది.శనివారం రోజున దర్శనాలు చేసుకున్నారు.వనంలోకి తీసుకురా పోవడం జరిగింది.ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** రాష్ట్రస్థాయి పోటీల్లో యువత రాణించాలి అని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఎంపీడీవో సాదినేని ప్రియాంక, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టే ప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇందులో ఎంపికైన వారిని మంథని నియోజకవర్గస్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పట్టుదలతో ఆడితే ఓటమి అనేది జరగదని గెలుపు మనవశమైతుందని విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రతి యువత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే గెలుపు మన ముంగిట్లోకి వాలుతుందని స్పష్టం చేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రేణుక కవిత పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకున్నాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** శ్రీ సమ్మక్క సాలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం అని ఎస్సై కొట్టి ప్రసాద్ అన్నారు. విధులు నిర్వహించిన వారిని ఎస్సై కొట్టే ప్రసాద్ అభినందించారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఈనెల 27 నుండి ప్రారంభమైన జాతరకు గాను మా పోలీసు సిబ్బందితో పాటు సింగరేణి ఎస్ అండ్ పిసి & సోలార్ సెక్యూరిటీ తమ విధులను నిర్వహించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీస్ శాఖ నుండి ఏ ఎస్ ఐ లు భూక్య బాలాజీ నాయక్, ఖలీల్ ఖాన్, పోలీసు శాఖ వారు జంగిలి రమేష్, దాసి సతీష్, శ్రీనివాస్, శ్రీలత, అలాగే సింగరేణి ఎస్ అండ్ పిసి యాకూబ్ జాని, మద్దూరి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, గరిగంటి సంతోష్, పిడుగు రాజ్ కుమార్, బి .సుధాకర్, సోలార్ సెక్యూరిటీ సిబ్బంది ఏలువాక వెంకన్న, ఎం సత్యనారాయణ, కేఎం రవికుమార్, బండి తిరుపతి, సంఘ మహేష్ లు తమ విధులకు న్యాయం చేశారని ఎటువంటి గొడవలు కాకుండా వారు నిరోధించారని పేర్కొన్నారు. తల్లి సారమ్మ తెచ్చే సమయంలో తాను వెంట ఉండి యువకులను ప్రోత్సహిస్తూ సార్లమ్మ తల్లిని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో గత నాలుగు రోజులుగా జాతర ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని పేర్కొన్నారు.

# సింగాపురంలో భక్తులను అలరించిన "వెంకన్న బ్రహోత్సవాలు"

### -హాజరైన వొడితల కుటుంబ సభ్యులు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 31 :** హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మా గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమాలు భక్తులను అలరించాయి.రెండోరోజు వేదపండితుల మంత్ర పఠనం మధ్య చతుస్థానార్చన, పుణ్యాహ వాచనము, నవ కలశ స్నాపనము, హవనము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య పంచామృతాలతో నిర్వహించిన అభిషేకం భక్తులను కట్టిపడేసింది. స్వామి వారి నిజరూప దర్శనంతో భక్తులు పులకించిపోయారు.పంచసూక్త పరాయణంతో హోమం నిర్వహించారు. స్వామివారి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను రథంపై,హనుమత్ వాహనంపై ఊరేగించారు. భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు ఉత్సాహం చూపారు.పూలమాలలతో అలంకరించిన రథం భక్తులను ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం విద్యుత్తు దీపాలతో మెరిసి పోయింది.ఆలయ ప్రాంగణంలో మహిళ లు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.రెండోరోజు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఆలయ చైర్మన్,మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు,ఆలయ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,వొడితల కిషన్ రావు,శ్రీనివాస రావు,వొడితల ప్రణవ్, వొడితల ఇంద్రనీల్,వొడితల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వేదపండితులు పణతుల మేఘరాజ్ శర్మ,పనకంటి కిరణ్‌శర్మ,కశ్యప్ శర్మ,పందిళ్ళ చంద్ర శేఖర్ శర్మ,పందిళ్ళ విజేందర్‌శర్మ,ఆలయ అర్చకులు చిట్యాల భరత్ చార్యులు, ముక్తవరం చక్రపాణి ఆచార్యులు, సేనాపతి నవీన్ ఆచార్యులు పాల్గొన్నారు.

**నేడు స్వామివారి కళ్యాణమహోత్సవం**

సింగాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు,చివరిరోజైన ఆదివారం స్వామివారి కళ్యాణమహోత్సవం జరగనుంది.కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్,మాజీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు తెలిపారు.అధికసంఖ్యలో భక్తులు కళ్యాణమహోత్సవానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని అయన విజ్ఞప్తి చేసారు.

# ఆ రెండు వార్డులు హిట్ కొట్టేనా?

### -కేశిరెడ్డి లావణ్య, ప్రతాప తిరుమల్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనా?





(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డుల్లో ఎన్నికలు జరుగుతున్నప్పటికీ అందరి దృష్టి ఆ రెండు వార్డులపైనే ఉంది. 26 వార్డుతో పాటు 4వార్డులో బరిలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు కేసిరెడ్డి లావణ్య - నర్సింహారెడ్డి, ప్రతాప తార - తిరుమల్ రెడ్డి లు విజయ దుందుభి మోగిస్తరనే ప్రచారం ప్రజల్లో జోరుగా వినిపిస్తోంది. కేసిరెడ్డి లావణ్య మూడు సార్లు ఒకే వార్డు, ఒకే పార్టీ, ఒకే అభ్యర్థి అనే నినాదం తో ముందుకు వెళుతున్నారు. నాలుగోసారి లావణ్య విజయం సాధిస్తే హుజురాబాద్ గ్రామ పంచాయతీ,ఎన్నికలను బ్రేక్ చేసినట్లవుతుంది.ఇప్పటి వరకూ 3సార్లు గెలుపొందిన అభ్యర్థి ఉన్నారు కానీ ఒక్క అభ్యర్థి నాలుగు సార్లు అనేది ఇప్పటి వరకు సాధ్యంకాకపోగా..ఈసారి రికార్డు సృష్టించే అవకాశం ఆమెకు దక్కనుంది. ప్రతాప తార తిరుమల్ రెడ్డి కూడా మూడోసారి గెలుస్తారనే అనే చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.వీరిద్దరూ ప్రస్తుతం బీ ఆర్ ఎస్ బరిలో ఉన్నారు.కేసిరెడ్డి లావణ్య 2001 నుండి చురుకైన నేతగా అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు ప్రజాసేవలో ఉన్నారు.మాజీ రాజ్యసభ సభ్యులు వి.రాజేశ్వర్‌రావు,కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావులకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వారి కుటుంబంలో ఒక్కరిగా ఉన్నారు.అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా పని చేస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ఓటర్లతో మమేకం అవుతూ పనిచేయడం లావణ్య-నర్సింహారెడ్డికి కలిసి వస్తోంది.హుజురాబాద్‌లో టౌన్‌కు గుండెకాయగా 26వార్డు ఉంటుంది. వ్యాపారం కేంద్రంగా ఈ వార్డు ఉంది. ఇక్కడ ఆమె మంచి పేరు గడచిన 20 ఏళ్లలో సంపాదించుకున్నారు.పట్టణంలో అన్ని వార్డుల్లో పోటాపోటీ ఉండగా ఈ రెండు వార్డుల్లో మాత్రం ఏకపక్ష పోటీ ఉందని చెప్తున్నారు.అయినప్పటికి ఓటర్లతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారంలో వీరిరువురూ ముందున్నారు.లావణ్య, తిరుమల్ గెలుపు నల్లేరుమీద నడకే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**చురకలు క్రైమ్ ప్రతినిధి కరీంనగర్, జనవరి 31 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలంపాటు విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం,శనివారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కార్యాలయం నుండి ఏవో వై.వి. మునిరామయ్య,మహిళా పోలీసు స్టేషన్ నుండి ఎస్సై చల్ల రాజన్న,ట్రాఫిక్ పి.ఎస్.నుండి మహమ్మద్ ముస్తఫా, ఏ.ఆర్.పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి,ఏఆర్ ఎస్సైలు ఖలీల్, మహమ్మద్‌బాషు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై,పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ,అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా,నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు.అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.వారికి జ్ఞాపికలను అందజేసి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, సిఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు,సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి శీలం విజయలక్ష్మి వేణుగోపాల్



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,జనవరి 31 :** కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శీలం విజయలక్ష్మి వేణుగోపాల్ ఇంటింటా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు.ఈ సందర్భంగా వారు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఓటర్లకు గుర్తు చేస్తూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.అలాగే గత రెండు సంవత్సరాలుగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.తమకు అమూల్యమైన ఓటు వేసి వార్డు కౌన్సిలర్‌గా గెలిపించాలని కోరుతూ,హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను శీలం విజయలక్ష్మి వేణుగోపాల్ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 31 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు క్రీడాకారులను శనివారం అభినందించి శాలువాతో సత్కరించారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలో గ్రామస్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొన్న గుండారం క్రీడాకారులు గుర్రాల వంశీ, నాయిని మణికంఠ,పిడుగు అజయ్, గాదే అంజిత్‌లను అభినందించి గుండారం పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు.వీరు నలుగురు మండల స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు.ఫిబ్రవరి 3న మంథనిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు.మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో రాణించాలని సర్పంచ్ పోచారం కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, గుర్రాల రాకేష్, పిడుగు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సిర్సపల్లిలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 31 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన ఎడవల్లి బుచ్చిరెడ్డి కుమారుడు కిరణ్ కు రూ.40 వేల చెక్కును, వీరమనేని లక్ష్మణ్ రావుకు రూ.60 వేల చెక్కును మార్కెట్ మాజీ చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి, గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, ఉప సర్పంచ్ జనగామ రాజేశ్వరరావు, వార్డు సభ్యులు కోదాటి లత నాగరాజు అందించారు. చెక్కుకు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## -కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 31 :** వ్యక్తిగత ఇమేజ్ కోసం,అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటుగా మారిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బంది పెడుతున్నారని కౌశిక్ కట్టు కథలు అల్లుతున్నాడని తమ పార్టీ నేతలపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి ర్యాలీగా బయలుదేరాడని, చట్టం తన పని తను చేసుకుంటుందని, జాతరలో చిల్లర రాజకీయాలు చేయడం ఏమిటని అయన ప్రశ్నించారు.గడిచిన రెండేళ్లలో వివాదాలు తప్ప నియోజక వర్గానికి చేసింది ఏమి లేదని అన్నారు. అయన బేషరతుగా మైనారిటీ సోదరులకు,అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**కౌశిక్ రెడ్డిపై హరీష్ రావు,కేటీఆర్ చర్యలు తీసుకోవాలి..**

బాధ్యత గల పదవిలో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక మండలాన్ని తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం దారుణమని, కేటీఆర్,హరీష్ రావు దీనికి సమాధానం చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీసు అధికారులను కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్టు దూషించడం దారుణమని ప్రణవ్ అన్నారు.కరీంనగర్ కమీషనర్, ఎసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విదేశాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం,విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని,ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్,మహిళల పట్ల,అధికారుల పట్ల, కులం పేరుతో,మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని ఎంతసేపు తన సొంత లాభం కోసం చూసుకుంటున్నాడని మండిపడ్డారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళున్నామని, పట్టణాల అభివృద్ధి కోసంరూ.30 కోట్లు మంజూరు చేశామని,దాంతో పాటు పదేళ్లుగా జరగని పనులను చేస్తున్నామని,ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీలకు మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.అలాగే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేదలకు అందజేసే సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసిలు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్లో.. రసవత్తరంగా మున్సిపల్ రాజకీయాలు

## -ముఖ్య అభ్యర్థులు వీరేనా?

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో రసవత్తర పోటీ జరుగుతోంది. మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక భర్త సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు గందె శ్రీనివాస్ మూడో వార్డునుండి పోటీ చేస్తున్నారు. నాలుగో వార్డులో ప్రతాప తిరుమల్ రెడ్డి సతీమణి తార బి ఆర్ ఎస్ నుండి పోటీ చేస్తోంది. ఆరో వార్డులో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె బండ సింధూజ గులాబీ పార్టీ తరపున పోటీ చేస్తుండగా ఇదే వార్డులో కాంగ్రెస్ నుండి సొల్లు దశరథం పోటీ చేస్తున్నారు. ఇప్పల నర్సింగాపూర్ గ్రామం 8 వ వార్డు కిందికి వస్తుండగా ఇక్కడి నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి కోడలు గూడూరి అంజలి కాంగ్రెస్ తరపున బరిలో ఉన్నారు. 11 వ వార్డులో బి ఆర్ ఎస్ నుండి కొలిపాక శ్రీనివాస్తో పాటు అయన కుమారుడు అజయ్ నామినేషన్ వేశారు. ఇందులో ఎవరో ఒకరు బరిలో ఉండనున్నారు. ఇదే వార్డులో మొన్నటిదాకా బి ఆర్ ఎస్ లో ఉన్న జన్నోజు భాస్కర్ కాంగ్రెస్ నుండి నామినేషన్ వేశారు. 12 వ వార్డులో కాంగ్రెస్ నుండి మాజీ ఎంపిపి తొగరు సదానందం, వ్యాపారవేత్త క్రషర్ (వర్దినేని) రవీందర్ రావు బి ఆర్ ఎస్ నుండి బరిలో నిలిచారు. 13 వ వార్డులో ఏముల పుష్పలత, సందమల్ల పుణ్య బాబు ఇద్దరు కాంగ్రెస్ నుండి టికెట్ కోసం పోటీ పడుతుండగా.. తాజా మాజీ కౌన్సిలర్ కొండ్ర జీవిత నరేష్ బిఆర్ఎస్ నుండి పోటీ చేయనున్నారు.16వ వార్డులో బిఆర్ఎస్ నుండి మారేపల్లి సుశీల, కాంగ్రెస్ నుండి రావులకార్ పద్మ బరిలో ఉన్నారు. 18 వ వార్డులో బి ఆర్ ఎస్ లో తాజా మాజీ కౌన్సిలర్ ప్రతాప మంజుల, 19 లో అపరాజ ముత్యం రాజు, 20 లో కొయ్యడ శ్రీదేవి కమలాకర్ ఇదే వార్డులో బిజెపి నుండి దామెర అనూష అనురాగ్ పోటీ చేస్తున్నారు. 21లో బి జె పీ నుండి పంజాల మనోజ్, కారు గుర్తుపై గోవర్ధన్, కాంగ్రెస్ నుండి గుర్రం హరిబాబు బరిలో ఉన్నారు. 22 వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె శ్రీలేఖ కాంగ్రెస్ నుండి తలకొక్కుల శ్యామల ప్రసాద్ (ఫోటో స్టూడియో) బి ఆర్ ఎస్ నుండి పోటీ చేస్తున్నారు. 23 లో మొలుగూరి సృజన పూర్ణచందర్ బరిలో ఉన్నారు.24వ వార్డు బోర్నపల్లి కిందికి వస్తోంది.మాసాడి సమ్మారావు, సంపత్ రావు కారు గుర్తుపై పోటీ చేస్తుండగా వారి నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించడం సంచలనం రేపింది. 26 వ వార్డులో వెన్నంపల్లి లావణ్య కిషన్ బి ఆర్ ఎస్ నుండి, మంచికట్ల ప్రశాంతి మురళి బి జె పి నుండి, కాంగ్రెస్ నుండి మంద శ్రీలత భిక్షపతి పోటీ చేస్తున్నారు. 26లో బి ఆర్ ఎస్ నుండి కేశిరెడ్డి లావణ్య, కాంగ్రెస్ నుండి పుల్లూరి శ్రీకాంత్ బరిలో ఉన్నారు. 27 లో బి ఆర్ ఎస్ నుండి తాళ్లపల్లి రజిత శ్రీనివాస్, బి జె పీ నుండి కోయల్కర్ భారతి బాలాజీ పోటీలో ఉన్నారు. 29లో ముక్క రమేష్ బి ఆర్ ఎస్ నుండి, గంగిశెట్టి ప్రభాకర్ బి జె పీ నుండి పోటీ చేస్తున్నారు. 30 వ వార్డులో బి ఆర్ ఎస్ నుండి పుల్లూరి శారదా యాదగిరి, కాంగ్రెస్ నుండి రొంటాల సుహాసిని బరిలో ఉన్నారు. కొన్ని చోట్ల ద్విముఖ పోటీ మరికొన్ని చోట్ల త్రిముఖ పోటీ అనివార్యం అయ్యే అవకాశం ఉంది. 11 న ఎన్నిక జరగనుంది. అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఉస్మాన్ పాషా

## -పలువురి అభినందన



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 31 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మహ్మద్ ఉస్మాన్ పాషా కరీంనగర్ జిల్లా విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం సంఘం ఎన్నికలు జరగ్గా మహమ్మద్ ఉస్మాన్ పాషా అధ్యక్షులుగా, జాలి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా.. వారి ప్యానల్ ఘనవిజయం సాధించింది. ఎన్నికల అధికారిగా జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు కర్బూజ రవీందర్, ఎన్నికల పరిశీలకులుగా టి ప్రభాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో 2024 నుండి రిటైర్డ్ అయిన పెన్షనర్ల బెనిఫిట్స్ ను ప్రభుత్వము వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా ఉస్మాన్ పాషా మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన విశ్రాంత ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల, కార్యవర్గం సహకారంతో వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. కొత్త అధ్యక్షుడు ఉస్మాన్ పాషాను, కార్యవర్గాన్ని హుజురాబాద్ కు చెందిన ఆవునూరి సమ్మయ్య, గంజి జయవర్ధన్, వాసుదేవరెడ్డి, చారుదత్, రాంరెడ్డి, ప్రభాకర్, మేడిశెట్టి నర్సయ్య, గుంటి రాజయ్య, పిల్లల లక్ష్మీనారాయణ, గణపతి రెడ్డి, కాసర్ల శ్రీహరి తదితరులు అభినందించారు.

# గద్దర్‌కు ఘనంగా నివాళ్ళు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు



## -గద్దర్ విగ్రహాన్ని పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేసి గద్దర్ చౌక్‌గా నామకరణం చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జనవరి 31 :** మంథని మండలం,సూరయ్యపల్లి గ్రామ ప్రధాన కూడలిలో ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ 76 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాడిత పీడిత వర్గాలను తన ఆట పాట ద్వారా మేల్కొల్పి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన విప్లవ గాయకుడు,కవి, రచయిత గద్దర్ అని కొనియాడారు. గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని,గద్దర్ జయంతిని ప్రతి ఏడాది ఇలాగే ఘనంగా జరుపుకోవాలన్నారు.అదేవిధంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటుచేసి గద్దర్ చౌక్ గా నామకరణం చేయాలనీ కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అప్పాల పోచమల్లు, సీనియర్ జర్నలిస్ట్ అర్ల బాపు,ఎడ్ల కిష్టయ్య,జంజర్ల శ్రీనివాస్, చిన్న మల్లయ్య,జనార్ధన్,అర్ల జ్ఞాని, జంజర్ల అమర్,జంజర్ల సుదర్శన్,అర్ల సందీప్, గొర్రెంకల సురేష్,అర్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో రెపరెపలాడేది కాంగ్రెస్సే



## -బీఆర్ఎస్ బిజెపి భూస్థాపితమే
## -వెలిచాల రాజేందర్ రావు

**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి,31 :** కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నగరపాలక సంస్థపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి భూస్థాపితం కావడం ఖాయమైందని విమర్శించారు.ఆ పార్టీల ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.కరీంనగర్లో శనివారం రాజేందర్‌రావు సమక్షంలో 34 డివిజన్ నుండి పూర్ణచందర్, 47 నుండి బండి సురేందర్ గౌడ్,49 డివిజన్ నుండి పద్మశ్రీ కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి జెల్లోజు జ్యోతి శ్రీనివాస్ నుంచి కాంగ్రెస్లో చేరారు.వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ బిజెపి కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు.ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని రాజేందర్ రావు సూచించారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అభ్యర్థులంతా మంచి మెజార్టీతో విజయం సాధించబోతున్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు.